


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 2 జూలై 2025 | 12 పేజీలు


## ఇందిరమ్మ ఇల్లు నమూనా
# నామ్కే వాస్తేనా..?

- పూర్తి కాని నమూనాతో అవగాహనలేలా?



**సూర్య మల్లాపూర్**

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతీ మండలానికి ఒక ఇంటి నమూనా నిర్మాణాన్ని చేపట్టింది. వీటిని 42 రోజుల్లో పూర్తి చేయాలని సూచించి నప్పటికి మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణం నేటికి పూర్తి కాకపోవడంతో మండల ప్రజలు అయోమ యానికి గురవుతున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ఖాళీ స్థలం లో నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ అధికారులు చేపట్టారు. 2లో



## ప్రభుత్వ పశు వైద్యశాలలో..
# జీవాలకు మందుల్లేవ్..!

**సూర్య గంభీరావుపేట**

- 'ప్రయివేటు 'కు మందులు రాస్తున్న వెటర్నరీ వైద్యులు
- ఆర్థికంగా నష్ట పోతున్న, యాదవులు, పాడి రైతులు..
- 16 నెలలుగా మందుల సప్లైయ్ లేదు
- యాంటి భయాటిక్, నట్టల మందు జాడేలేదు..
- పట్టింపులేని అధికారులు

2లో

## ఇందిరమ్మ ఇండ్ల
# లబ్ధిదారులను ప్రోత్సహించాలి

- కలెక్టర్ సత్య ప్రసాద్



**సూర్య మెట్‌పల్లి**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిం చాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచిం చారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణా (మిగతా 2లో)

## పలు దేవాలయాల నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు
# రూ. కోటి మంజూరు

- ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



## ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై
# విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా ఈ సేవల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళ వారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, లేబర్ రూమ్, (మిగతా 2లో)






# ప్రభుత్వ పశు వైద్య శాలలో.. జీవాలకు మందుల్లేవ్...!



వైద్యశాలలో మాత్రం సరిపడ మందులు లేకపోవడం వల్ల పశుపోషకులపై తీవ్ర భారం పడుతోందని, ఇప్పటికైనా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలో జీవాలకు ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు అందుబాటులో లేవు.దింతో యాదవులు, పాడి, పశు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవాలకు ఏదన్నా రోగమొస్తే పశు వైద్యశాలలో మందులు చాలారోజులనుండి జాడేలేదు. దింతో ఏ రోగమొచ్చిన ప్రయివేట్ ను ఆశ్రయిస్తున్నారు. రైతులపై ఆర్థిక భారం పడుతుంది.

**- కనిపించని పశు వైద్య శిబిరాలు...**

ప్రతి ఏటా వర్షాకాలం సమిపించడంతో గ్రామాలలో గొర్రెలు మేకలు గేదెలకు పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నట్టాల నివారణ మందులు గాలికుంటు, గుండె వాపు, జబ్బవాపు, చిటుకు రోగానికి మందులు పంపిణీ చేసేవారు. గత 16 నెలల నుండి మందులు సరాఫరా లేకపోవడంతో వైద్య శిబిరాలు ఎక్కడ ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**- మండలంలో పశువుల సంఖ్య..**

- గొర్రెలు - 32000
- మేకలు -12000
- ఆవులు, గేదెలు- 7000

**- ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక జీవాలుగా...**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే గంభీరావుపేట మండలంలో అత్యధిక పశు సంపద కలిగి ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు. కానీ ప్రభుత్వ పశు

## మందులు అందుబాటులో ఉంచాలి.



పశు వైద్యశాలలోయాంటీ భయాటిక్, నట్టల మందులతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మా మండలంలోనే మా యాదవుల దగ్గర అత్యధికంగా గొర్రెలు, మేకలు ఉన్నాయి. గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలు మేకలకు అవసరమైన నట్టల మందులు వ్యాక్సిన్లు ఇవ్వాలి.

**- దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు, గంభీరావుపేట**

## మందులు లేవంటే ప్రయివేట్ లో కొంటున్న...



నాది నర్మాల గ్రామం. నాకు 10 బర్రెలు ఉన్నాయి. బర్రెలకు ఏదన్నా రోగం వచ్చినప్పుడు పశువుల ఆసుపత్రికి ట్రీట్మెంట్ కోసం వెళ్తే, ఫలానా జబ్బు సోకిందని చెబుతున్నారు. కానీ వాటికి సంబంధించిన మందులు ఇవ్వడం లేదు. ఒక రకం ఇచ్చి, మిగతావి ప్రైవేటు కు రాస్తున్నారు. ఎన్నిసార్లు పోయిన మందులు రాలేవు అంటున్నారు. నా సొంత డబ్బులతో బయట నుంచి ప్రైవేట్ లో కొంటున్న.

**- జంగం స్వామి యాదవ్, పాడి రైతు, నర్మాల**

## మందులు రావడం లేదు.



గత సంవత్సరం 2024 అక్టోబర్ నెలలో మందులు వచ్చాయి. అప్పటినుండి మళ్లీ మందులు రాలేదు. వ్యాక్సిన్లు ఆవులకు గాలికుంటు, (ఎఫ్ ఎం డి) గొర్రెలకు పిపిఆర్ వ్యాక్సిన్లు వచ్చాయి. పశు వైద్యం కోసం వచ్చే జీవాలకు వైద్యం అందిస్తున్నాం.ప్రస్తుతం గొర్రెలు మేకలకు నట్టల మందు అందుబాటులో లేదు. మందులు రాగానే జీవాలకు అందజేస్తాం.

**- టి. రామానుజ దాస్, పశు వైద్యాధికారి,గంభీరావుపేట**

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రోత్సహించాలి

(మొదటి పేజి తరువాయి)

పనులను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితర అధికారులు ఉన్నారు..

**- పాఠశాల కూల్చివేత పనులు పరిశీలించిన కలెక్టర్**

పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాల సముదాయంలోని ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో భవనాన్ని కూల్చి వేస్తుండగా ఆ పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. మూడు రోజుల్లో భవనాన్ని పూర్తిగా కూల్చివేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులను జూనియర్ కళాశాల భవనంలో తాత్కాలికంగా తరగతుల నిర్వహణకు వసతులు కల్పించామని. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఆర్డిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా నామ్కే వాస్తేనా..?

(మొదటి పేజి తరువాయి)

ఈ నమూ నా ఇళ్లకు ఒక్కో దానికి 5 లక్షల రూపాయలు కేటాయించారు. ఇందిరమ్మ ఇంటి నమూనాను చూసి ఆయా గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు సకాలంలో నిర్మాణం చేపట్టి విడతల వారిగా డబ్బులు లబ్ధి పొందాల్సివుంది. కాని నమూనా ఇల్లు పూర్తి కాకపోవడంతో లబ్ధి దారు లకు సందేహాలు వస్తే నమూనా ఇల్లు చూపించా లంటే అవి పూర్తి చేయకుండా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని లబ్ధిదారులు విసుగు చెందుతున్నారు. ఈ విషమై హౌసింగ్ ఏఈ నీరజ్‌ను వివరణ కోరగా తాను నూతనంగా భాద్యతలు స్వీకరించా నని ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణంపై మల్లాపూర్ మండల కేంద్రంలో పూర్తి అవగాహన లేదని ఇప్పటికీ నమూనా ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. అయితే ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణం అధికారులే పూర్తి చేయకుం డా అవగహాన లేకుండా మేమేలా నిర్మాణం చేపట్టాలని ప్రజలు అయోమయానికి గురవుతు న్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇల్లు నమూన నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

(మొదటి పేజి తరువాయి)

మెడికల్ స్టోర్ పరిశీలించారు. వివిధ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 100 శాతం మహిళలకు వైద్య పరీక్షలు చెయాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. గత పది నెలలుగా శుక్రవారం సభ, ఆరోగ్యం మహిళ కార్యక్రమాల ద్వారా ఆరోగ్యశాఖ సేవల ప్రగతిని తెలిపేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు అందుబాటులో ఉంటాయన్న విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు.

**- భవిత కేంద్రం సందర్శన**

మానకొండూరులోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించి వారితో పలు ఆటలు ఆడారు. పెయింటింగ్ పనులను పరిశీలించారు. భవిత కేంద్రానికి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. దివ్యాంగుల మనోవికాస



అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. అవసరమైన వారందరికీ స్పీచ్ థెరపీ ఇప్పించాలని అన్నారు. అనంతరం భవిత కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

**- ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

మానకొండూరులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య, గ్రౌండింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వ్యయం, నిర్మాణం, మెటీరియల్, ఇసుక తదితర వివరాలు ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుక టోకెన్ విధానం ద్వారా ఇస్తున్నామని, సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

**- నర్సరీ సందర్శన**

మానకొండూరులోని మొక్కల పెంపకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నర్సరీ లో ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మొక్కల సంఖ్య, రకాలను ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కువగా ఇష్టపడే మొక్కలు, పండ్లు, పూల మొక్కలు పెంచాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు విరివిగా నాటించాలని, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మండల విద్యాధికారి మధు సూదన్, భవిత కేంద్రం ఇన్స్ట్రక్టర్లు ఉమ, రాంప్రసాద్, కార్యదర్శి రేవంత్ తదితరులున్నారు.

## పలు దేవాలయాల నిర్మాణం,మరమ్మత్తులకు నిధులు రూ కోటి మంజూరు.

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ, శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయాలకు సి జి ఎఫ్ నిధులు యాభై వేల చొప్పున కోటి రూపాయలు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సూర్య విలేఖరి తో ఫోన్ లో మాట్లాడుతూ ఈ నిధులతో రేణుక ఎల్లమ్మ, శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయాలలో పునర్నిర్మాణం , మరమ్మత్తులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో దక్షిణ కాశిగా పేరు గాంచిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ 150 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే, నియోజక వర్గ అభివృద్ధి,దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు.


**- సిరికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజల హర్షం**

రేణుకా ఎల్లమ్మ, శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయాలకు అడగగానే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సి జి ఎఫ్ నిధుల నుండి రూ 50లక్షల చొప్పున రూ : కోటి మంజూరు చేయడంతో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఈ నిధుల మంజూరు కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే, పోస్టల్ డే వేడుకలు

**సూర్య, వేములవాడ**

జాతీయ డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్, పోస్టల్ దేను పురస్కరించుకుని వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు సీనియర్ పోస్ట్ మాన్‌లకు శాలువాలు కప్పి, పూల బొకేతో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి చార్టర్డ్ ప్రెసిడెంట్ గోస్కుల రవి తీగల వెంకటేశ్వరరావు ఎంజేఎఫ్ కోళ్ల శ్రీనివాస్ ఎంజేఎఫ్ రాపల్లి శ్రీధర్ జెర్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తారని, కరోనా వంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన వైద్యులు మానవతా దృక్పథానికి నిలు



వెత్తు నిదర్శనమని కొనియాడారు. వేములవాడలోని నందిని హాస్పిటల్ ఎండి ఫిజీషియన్ డాక్టర్ పరశురాములు స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ, డెంటల్ డాక్టర్ లహరి, వేములవాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఇన్చార్జ్ డాక్టర్ పెరుగ తిరుపతిలను వేములవాడ లయన్స్ క్లబ్ ఘనంగా సత్కరించారు. మారుమూల ప్రాంతంలో ఇంటింటికి సమాచారం అందించే విషయం

లో రాజీ పడకుండా ఇతర దేశాల నుండి వచ్చే సమాచారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సైకిళ్లపై తిరిగి ఇంటింటికి సమాచారం చేరవేడ్లో ఏనలేని కృషి చేస్తున్న వేములవాడ సబ్ పోస్ట్ మాస్టర్ రాజేందర్ రెడ్డి, పోస్టల్ అసిస్టెంట్ కావ్య, సత్యనారాయణ, రాజేందర్ శాలువా పూల బొకేతో సత్కరించారు. చార్టెడ్ అకౌంట్ వారు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా నిలుచుని, ప్రభుత్వ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కరీంనగర్ చార్టెడ్ అకౌంట్ సీనియర్ తోట ఆంజనేయులుని శాలువా పూల బొకేతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, సెక్రటరీ ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, వైస్ ప్రెసిడెంట్ తంపుల సుమన్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక కొరతను తీర్చాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల పట్టణంలో ఇసుక కొరతను తీర్చాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో సిరిసిల్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు ఇసుక కొరతను తీర్చుతూ ఇంటి నిర్మాణానికి ఇసుకను 1500 రూపాయలకే అందేటట్లుగా చూడాలంటూ తహసిల్దార్ కు సిపిఎం పట్టణ కార్యదర్శి అన్నాల్దాస్ గణేష్,సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం ఆనుకొని మనేరు నదిలో కావల్సినంత ఇసుక ఉన్నా సిరిసిల్ల పట్టణ ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి కావల్సిన ఇసుక లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిరిసిల్లలో ఇందిరమ్మ ఇల్లు,ప్రైవేట్ భవనాలకు ఇసుక అనుమతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,పట్టణంలో 1500 ఇసుక ట్రిప్పును 4 వేలకు చేశారని నిర్మాణాలు నత్తనడకన సాగుతుండటం తో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వము ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇసుక కొరత లేకుండా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,ఎగమాంటి ఎల్లారెడ్డి,జవ్వాజి విమల,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,శ్రీరామ్ రమేష్ చంద్ర, సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపెల్లి రాజమల్లు,రాపెల్లి రమేష్, నక్క దేవదాస్,జిందాం కమలాకర్,బెజగం సురేష్, సిరిమల్లా సత్యం,కోల శ్రీనివాస్,బింగి సంపత్ సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## హరిత సేనలో భాగంగా మొక్కలు నాటిన కవలలు..

**- విలాసాగర్ రాహుల్ రక్షిత..**

**సూర్య, బోయినపల్లి**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో పాల్గొని బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోని వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటిన కవలలు విలాసా గర్ రాహుల్ ,రక్షిత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పుట్టిన రోజు పురస్కరించుకొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతం రమేష్ జాహ్నవి, వెంకటేష్ లత, అక్షిత, మిరియాల సువర్ణ, రమ, మనీషా, సాకేత్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**- డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన డాక్టర్ ఎం శ్రీనివాస్**

**సూర్య, బోయినపల్లి**




డాక్టర్స్ డే సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఐఎంఎ సిరిసిల్ల, ఎఫ్ఓజిఎస్ఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బోయినపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్‌లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. దాదాపు 500 మంది వరకు రోగులు పరీక్షలు నిర్వహించుకోగా రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు మోహన్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు వివిధ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ ఆరోగ్య సంబంధించిన వైద్యులను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాస్,ఎఫ్ ఓజిఎస్ఐ అధ్యక్షులు డాక్టర్ ఎన్ పద్మలత,ఐఎంఎ సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఎఫ్ఓజిఎస్ఐ సెక్రెటరీ డాక్టర్ స్రవంతి,వైద్యులు స్వప్న,సంతోష్ రమణారావు ,నల్ల మధు, తిరుపతి,రజని గోపీనాథ్,సతీష్,రాజేందర్,అజిత్ కుమార్,నాగార్జున, శశిధర్, బోయినపల్లి ఆర్ఎంపీ డాక్టర్ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**సూర్య, ఇల్లంతకుంట**



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా మండల వైద్యాధికారిణి డా. జీవన జ్యోతి,వైద్య సిబ్బంది కలిసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారిణి జీవన జ్యోతిని శాలువా కప్పి సన్మానం చేసి, స్వీట్లు పంచుకుని దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడారు.ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు సహకరిస్తున్న మండల ప్రజలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.ఈకార్యక్రమంలో హెచ్ఇఓ వెంకటరమణ ప్రసాద్.పి హెచ్ ఎన్ తారభాయ్, సూపర్వైజర్లు జవహర్, శోభారాణి,ఎల్ టి గిరిధర్, ఫార్మసిస్ట్ శారద,స్టాఫ్ నర్సెస్, సుజాత, కవిత, ఎంపిహెచ్ఏ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**



మొక్కలు నాటడం, వాటి సంరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిది అని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆధ్వర్యంలో ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుళ్ళు కలిసి పూల,పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. స్టేషన్ కాంపౌండ్ చుట్టూ మొక్కలను నాటేలా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా కత్తెరపాక శ్రీనివాస్

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన ధూంధాం కళాకారుడు కత్తెరపాక శ్రీనివాస్‌ని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్చార్జి సిద్దిపేట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళాకారులది కిలక పాత్ర అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులందరికీ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు దరువు, అనువోజు వెంకటేశం, నకిరేకంటి కిరణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొందుర్తి ధర్మేందర్, మాట్ల కుమార్, అశోక్, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నందగిరి భూమేష్ గౌడ్,జిన్న శ్రీకాంత్ ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేసుకోగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బాధితులను మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కచ్చకాయల మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్ కుమార్,యూత్ అధ్యక్షులు కిరణ్ గౌడ్, వంగాల శ్రీనివాస్, నందగిరి రఘు,జిన్నా బాబు, నందగిరి సాయి,జిన్నా సాయి,వంశీ,అభి తదితరులు ఉన్నారు.

## దేవాలయాల పునర్నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు మంజూరు

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ కోసం సీజీఎఫ్ కింద రూ 1 కోటి 95 లక్షల మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ అధికారులు జారీ చేశారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి 50 లక్షలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి 50 లక్షలు, మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి 45 లక్షలు, వేములవాడ అర్బన్ మారుపాక గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి 50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నిధులతో ఆయా దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. కాగా, అడగగానే ఆయా దేవాలయానికి నిధులు మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే

**- మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు**
**- సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని, ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ, ఆర్ఎంపి.,పిఎంపి శాఖల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ, ఐ.ఎం.ఎ. అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారిలు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్ఎంవోలు డాక్టర్లు గీతిక, శ్రీపతి, విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్,అర్చన,శిల్ప,ప్రదీప్,స్రవంతి,సింధూ జలను,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి. హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్‌లను పట్టు శాలువాలతో, విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యా చరణ చేపట్టడం హర్షణీయమన్నారు. మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాం తీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసు పత్రుల్లో, ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. జగిత్యాల జిల్లా మెడికల్ హబ్‌గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు, 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్యుల అమూల్యమైన సేవలు వెలకట్ట లేనివి

**- మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు**




**సూర్య, రాయికల్**

తల్లిదండ్రులు జన్మనిస్తే,వైద్యులు పునర్జన్మ నిస్తారని, వారి సేవలు వెలకట్టలేనిదని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ సురేందర్, డాక్టర్ అనిల్, డాక్టర్ సృజన, డాక్టర్ ఉదయ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ బెక్కం తిరుపతి, ఆర్.ఎం.పి మండలోజు శ్రీనివాస్‌లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి, సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి రెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షులు వాసం స్వామి, మాజీ జడ్ సీలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొమ్ముల ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్, కటుకం కళ్యాణ్,నిమ్మల వెంకట్ రెడ్డి, కట్ల నర్సయ్య, కనపర్తి శ్రీనివాస్, జిల్లాల సూర్యం,మోర రామ్మూర్తి, బాలే నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు


**సూర్య కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రోజున అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు.ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు.డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మ వారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు.కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన సత్యనారాయణ అనే వృద్ధ పేషెంట్‌కు మంగళవారం నాడు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ అనే వృద్ధ పేషెంట్‌కు అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సి ఉందని డాక్టర్లు చెప్పడంతో ఇట్టి విషయాన్ని పేషెంట్ బంధువుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పేషెంటు బంధువులతో పాటు పలువురు అభినందించారు.

## ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నోట్ బుక్స్, పెన్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్, రాంప్రసాద్, చింటూ, రవి తేజ, సాయి, ప్రశాంత్, సునీల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యురాలు సౌజన్య, ఆయూస్ వైద్యురాలు రజితలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం శాలువలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జవిడి ప్రతాప రెడ్డి, కోశాధికారి పిడుగు ప్రసాద్ రెడ్డి, ఎల్లాల ప్రతాప్ రెడ్డి, పూంద్ర జనార్దన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్‌లను అభిందించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య సారంగాపూర్**



జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రామచందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మండల వైద్యాధికారిణి డాక్టర్ రాద, వెటర్నరీ వాధ్యాధికారి డాక్టర్ సునీల్ లను పుష్ప గుచ్చం అందించి, శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భం గా వైద్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, కొక్కు గంగారాం, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సీనియర్ అధికారి కుద్దుస్,నర్సింగ్ ఆఫీసర్ దామోదర్, జలజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శనం

**సూర్య కోరుట్ల టౌన్**

జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ రథసారథి SE సుదర్శనం మంగళవారం రోజు బదిలీపై జగిత్యాలకు విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ కార్మిక సంఘం TRVKS యూనియన్ తరపున కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వివిధ కార్మికుల సమస్యలపై చర్చించడం SE సానుకూలంగా స్పందించడం జరిగింది.త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇందులో జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేణు జిల్లా కార్యదర్శి రాజావీరు,జగిత్యాల డివిజన్ అధ్యక్షులు సతీష్,కార్యదర్శి మధు, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు దేవరాజు,కార్యదర్శి శ్రీధర్,సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల కళ్ళల్లో ఆనందం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య- సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మంగళవారం మండలంలోని నరసయ్య పల్లి గ్రామం గాంధీనగర్‌లో ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. బొంతకుంట పల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారు



లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రూపాయల రుణమాఫీ,, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు పేర్కొన్నారు.సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల



ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు కాంగ్రెస్ నాయకులు దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు, పన్నాల రాములు, వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు, బ్లమూరి వెంకటరమణ రావు, భూచ్చి రెడ్డి, కొమురయ్యలతో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీ లో రాఘవాపూర్ ఒగ్గు కళాకారుల ప్రదర్శన

**- అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

యజ్ఞ ప్రదర్శన కలల డైరెక్టర్ కులేశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూఢిల్లీలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన రాఘవపూర్ ఒగ్గు కళాకారులు కుంట సదయ్య బృందం డోలు విన్యాసం ప్రదర్శించారు. భారత్ మండపంలో జరిగిన ప్రదర్శనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై ఒగ్గు కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంట రాజ్ కుమార్, కుంట సదయ్య, కుంట రమేష్, జంగిలి దిలీప్‌తోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## రోడ్ల పై కేజ్ వీల్స్‌తో వస్తే చర్యలు..

**- పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




వ్యవసాయా పనుల దృష్ట్యా ట్రాక్టర్ యజమానులు కేజ్ వీల్స్ బిగించి రోడ్ల పైకి వస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిదిలోని ట్రాక్టర్ యజమానులతో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేజ్ వీల్స్‌తో రోడ్డు పైకి రాకూడదని ఆలా రావడం వల్ల రోడ్లు ధ్వంసం కావడంతో పాటు గుంతలు ఏర్పడి ప్రమాధాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ విషయాన్నీ యజమానులు గమనించి రోడ్లు ధ్వంసం కాకుండా జాగ్రత్త పడాలన్నారు. మొదటి సారి దొరికితే రూ.5000, రెండవసారి దొరికితే రూ.10 వేల జరిమానా విధిస్తామని మూడోసారి దొరికితే ట్రాక్టర్ సీజ్ చేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది. ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో మంగళవారం మాదిగల చైతన్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె సదానందం, పల్లె విజయ్, పెర్క సంతోష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా.విజయ్ కుమార్ సేవలు అభినందనీయం

**- ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో వేడుకలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఎంబీబీఎస్ డాక్టర్ విజయ్ కుమార్ సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ "డే"ని పురస్కరించుకుని మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. 1980వ దశకంలో ఒక ఎంబీబీఎస్ డాక్టర్‌గా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆసుపత్రి ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ వస్తున్నారన్నారు. దాదాపు గత 45 సంవత్సరాలుగా సేవాలాందిస్తున్నారని.. ఇక ముందు కూడా మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ విజయ్ కుమార్ దంపతులు కేక్ కట్ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బందితో పాటు తదితరులు డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్, మాజీ ఎంపిపి కోలేటి మారుతి, సభ్యులు మచ్చగిరి రాము, బొజ్జ రాజ సాగర్, జబ్బర్ ఖాన్, గాదె బాలు, బండ సాయి శంకర్, వైద్య సిబ్బంది గోలి రాజేందర్, జ్యోతి, కల్యాణి, అలేఖ్య, మాటేటి హరీష్, సిద్ధార్థలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-3 ప్రాజెక్ట్ ఆఫీస్ ప్రైవేట్ డ్రైవర్ మెడగొన్న శ్రీనివాస్‌కు ఆర్థిక సహాయం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**




గత కొద్దిరోజులుగా ఓసిపి-3 ప్రాజెక్ట్ ఆఫీసులో ప్రైవేట్ డ్రైవర్‌గా పని చేస్తున్న మెడగొన్న శ్రీనివాస్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గురై, ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, ఓసిపి-3 ఆఫీస్ సూపెరింటెండెంట్ నామిని రమేష్ ఆధ్వర్యంలో, ఓసిపి-3 స్టాఫ్ తరఫున రూ.56,000/- రూపాయలును శ్రీనివాస్ కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ సహాయ కార్యక్రమంలో ఓసిపి-3 సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీనివాస్‌తో పని చేస్తున్న ఇతర ప్రైవేట్ డ్రైవర్లు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, సహాయ హస్తాన్ని చెల్లించిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్‌కు ఘన సన్మానం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



జాతీయ వైద్య దినోత్సవాన్ని కాలని పరిసర ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నిరంతర వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా EVS సంస్థ చైర్మన్ ఇరికి మహేష్ ఆయనకు సన్మానం నిర్వహించారు.వైద్యులు చిన్న జ్వరం నుంచి శస్త్ర చికిత్సల వరకు అనేక రకాల చికిత్సల ద్వారా ప్రజల జీవితాలను రక్షిస్తూ ప్రాణాలు నిలిపే దేవతలుగా నిలుస్తున్నారని, అలాంటి గొప్ప వృత్తిని చేపట్టిన వారికి ప్రతి ఒక్కరిని కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ జయంతిని గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీన డాక్టర్స్ డే జరుపుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాడిపల్లి సాగర్, రవిగౌడ్, బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య-సుల్తానాబాద్**



14 ఏళ్ల క్రితం మూత పడిన ప్రభుత్వ పాఠశాలను గత నెల 24న తిరిగి ప్రారంభించగా ఆ పాఠశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. మంగళవారం జిల్లా విద్యాధికారి మాధవి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఉచిత యునిఫార్మ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ బడి ఈడు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని గ్రామ తల్లిదండ్రులకు సూచించారు. విద్యా ప్రమాణాలు పెంచాలని, ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించాలని, మద్యాహ్న భోజనంను విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని అన్నారు. మంచిరామి గ్రామానికి చెందిన స్థానిక విద్యార్థి బుక్ స్టాల్ యజమాని వీర శ్రీనివాస్ విద్యార్థుల ందరికీ సరిపడా నోట్ బుక్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రములో మండల విద్యాధికారి రాజయ్య,పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్,ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్,శిరీష,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన

# గ్రామ సంఘం పదధికారులకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయం లో అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం పదాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెర్ప్ ఇందిరాక్రాంతి పథం ముఖ్య ఉద్దేశలు, లక్ష్యాలు, 25సంవత్సరాల్లో సాధించిన ప్రగతి తదితర అంశాలు గురించి శిక్షణలో వివరించా రు. ఇంకా ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలు, సెర్ప్ సిబ్బంది, వి.ఓ.ఏ.ల విధులు బాధ్యతలు, గ్రామ సంఘం బాధ్యతలు, గ్రామ సంఘం ద్వారా స్వశక్తి సంఘాల పర్యవేక్షణ, పుస్తకాల నిర్వహణ, కట్టుబాట్లు అమలు, ఉత్తమ గ్రామ సంఘం లక్షణాలు, మహాసభ అధికారాలు, విధులు, ఇ. సి. విధులు, బాధ్యతలు, గ్రామ సంఘం పదాధికారులైన అధ్యక్షురాలు, ఉపాధ్య క్షురాలు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి విధులు, బాధ్యతలు, గ్రామ సంఘం సేవలు, కమిటీల ఏర్పాటు, గ్రామ సంఘం సహాయకుల విధులు, బాధ్యతలు, ఇందిరా మహిళాశక్తి పథకం అమలు, లక్ష్యం తదితర అంశాల గూర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది. పాలమూరు జిల్లా కి చెందిన పాలమూరు మహా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కే. శ్రీలత, ఎస్. సుదరాణి ఇట్టి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులకు మండల ఎపియం వోదెల. గంగాధర్, సి. సి. పి. విద్యాసాగర్, సమాఖ్య అధ్యక్షురాలు దేశవేణి. గంగభవాని, కార్యదర్శి జెమున, కోశాధికారి సుమలత, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్, అన్ని గ్రామా ల గ్రామసమాఖ్య పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ ఎరువుల దుకా ణాలను తనిఖీలు నిర్వ హించినట్లు మండల వ్యవసాయధికారి యోగి త తెలిపారు. ఈ సంద ర్భంగా పిఎసిఎస్ గంబీ ర్ పూర్, పోసాని పేట, పోతారం లక్ష్మి నరసింహ స్వామీ ఫర్టిలైజర్, కథలా పూర్ గ్రోమోర్, దూలూరు ఫర్టిలైజర్‌లో తనిఖీలు చేసి, ఎరువుల నిల్వలు, రిజిస్టర్, బిల్ బుక్కులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా గంబీర్ పూర్ సిఇవో విజయ్, మట్టగజపు నర్సయ్య, నక్క రవి తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**సూర్య సారంగాపూర్**



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మానేరు శంకరయ్య ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థు లకు జ్ఞానమును అందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి నైపు ణ్యాలు పెంపొందించడానికి భవిష్యత్తుకు సిద్ధం చేయడానికి మార్గదర్శకు లుగా ఉంటారని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం కాకుండా విభిన్న విషయాలపై అవగాహన నైతిక విలువలు సామాజిక నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కృషి చేస్తారని అన్నారు. విద్యార్థులను వారి కలలను లక్ష్యాలను సాధించడానికి మరింత బాధ్యత మైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల కృషి చేస్తారని వారు అన్నా రు. శంకరయ్య సేవలను కొనియాడారు. అనంతరం శంకరయ్యను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు గోవర్ధన్ ప్రసాద్, ఏవియన్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, నర సింహమూర్తి, శ్రీధర్, ఉమేష్, వంశీ, హనుమాన్ సాగర్, శ్రీనివాస్, గోపి, నరేందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, దండే గంగాధర్, దండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయి

**- ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు**
**- ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకొని సంబంధిత అధికారులు**

**సూర్య కొడిమ్యాల**



నిత్యం వేల సంఖ్యలో ఈ రోడ్డుపైన పయనిస్తున్న వాహనాలు చినుకు పడితే రోడ్డుపైన వర్షపు నీరు నిలుస్తున్నాయని వాహన దారులు ఆందోళన చెందుతు న్నారు. కొడిమ్యాల నుండి వేములవాడ మీదుగా సిరిసిల్ల నిత్యం వేల సంఖ్యలో వాహనాలు పయని స్తున్నాయి కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామం నర్సింహస్వామి ఆలయ సమీపంలో ప్రమాదకరంగా మూలమలుపు. చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్డుపైనీరు నిలవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహ నదారులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టిం చుకోని సంబంధిత అధికారులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని వర్షపు నీరు ను రోడ్డుపై నుంచి తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరారు.

## ప్రభుత్వ వైద్యులను సన్మానించిన

## లయన్స్ క్లబ్, కిడ్స్ పాఠశాల నిర్వాహకులు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సింధుజ, ఆయుష్ వైద్యురాలు రజిత లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ లు వేరువేరుగా ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సన్మానించడం సంతోషంగా ఉందని, అనునిత్యం ప్రజలకు వైద్య సేవలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జవిడి ప్రతాప రెడ్డి, కోశాధికారి పిడుగు ప్రసాద్ రెడ్డి, పూంద్ర జనార్ధన్ రెడ్డి, ఏల్లాల ప్రతాప రెడ్డి, కిడ్స్ పాఠశాల సిబ్బంది, హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్వర్యంలో

## డాక్టర్స్ డే, పోస్టల్ వర్కర్స్ డే, చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పోస్టల్ వర్కర్స్ డే, చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే ఉత్సాహంగా జరుపుకోబడింది. ఈ సందర్భంగా మూడు ప్రముఖ వృత్తులవారిని క్లబ్ తరపున సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, కార్యదర్శి లయన్ ఎలేటి లక్ష్మారెడ్డి, ఖజానాదారు లయన్ నల్ల గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో RC గుంటుక సురేష్, ZC గంద్ర అజేయంధర్ రావు, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉష కిరణ్, పోతని ప్రవీణ్, మంచాల జగన్, కుందారపు మహేందర్, నరేందర్, జలపతి రెడ్డి, గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్, రవీంధర్, lfs సత్యనారాయణ, చౌకి రమేష్, వనపర్తి చంద్రం, KG కృష్ణనాగ భూషణ్, Dr.అనూప్ రావు, IMA President రేగొండ రాజేష్, కట్కం జగదీశ్వర్, గంద్ర అన్వేష్, ముక్క ఇంద్రనీల్ పలువురు క్లబ్ సభ్యులు, డాక్టర్లు, పోస్టల్ ఉద్యోగులు, చార్టర్డ్ అకౌంటెంట్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గోరింటాకు సంబరాలు..

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సెక్టార్ మీటింగ్‌లో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు అంగన్వాడి టీచర్లు ఘనం గా నిర్వహించారు. ఒకరి చేతులకు ఒకరు గోరింటాకు పెట్టుకొని గోరింటా ఎర్రగా పండడంతో మురిసిపోయారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ మణెమ్మ, సూపర్వైజర్ ప్రగతి, అంగన్వాడీ టీచర్లు, మాధస్తు పద్మ, లక్ష్మి, రజిని, సుమలత, గంగా రాణి, శ్రీదేవి, మంగా, అమృత, అన్నపూర్ణ అర్బన్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సమయ పాలన లేని అధికారులు, సిబ్బంది

**సూర్య మల్లాపూర్**



ఎంపిడివో కార్యాలయంలో సమయ పాలన పాటించకపోవడంతో పనులు కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులతో పాటు సిబ్బంది సకాలంలో రాకపోవడంతో మంగళవారం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఇది మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి షరా మామూలే కాగా మండల ప్రజలు పలు సమస్యల పరిష్కారానికై మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లగా సమయం పదకొండు కావస్తున్న సీనియర్ అసిస్టెంట్ తప్ప మిగత అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు వెనుదిరిగారు. ఈ విషయమై ఎంపిడివో శశికుమా ర్‌ను వివరణ కోరగా ఇద్దరు అధికారులు సెలవు తీసుకున్నారని మరో ఇద్దరు ఆలస్యంగా రావడానికి అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. అయితే అటు ఎంపిడివో ఇటు సిబ్బంది అందు బాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధి కారులు అందుబాటులో వుండి సకాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిం చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025

## ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని జిల్లా ఎస్.బి.యం. జిల్లా కోఆర్డినేటర్ హరిణి, మండల ఎపియం వి. గంగాధర్ అన్నారు. మంగళవారం జగిత్యాల మండల ఐకెపీ కార్యాలయం లో గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సిబ్బంది కి ఏర్పాటు చేసిన సమావేశం లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ ఓటింగ్ గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. పరిశు భ్రత ర్యాంకింగ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రామాల్లో పరిశుభ్రత గూర్చి సిటిజన్ ఫీడ్ బ్యాక్ https://play.google.com/ store/apps/ details?idRcom.ssg.abc.ssg అనే లింకు ద్వారా తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా జగిత్యాల జిల్లా లో కూడా SSG-2025 ఫీడ్ బ్యాక్ ఓటింగ్ లో జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాని ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో ఉన్న జనా భాలో కనీసం 10% ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనేవిదంగా చూడాలని, యాప్‌లో 13 రకాల అడిగే ప్రశ్నలకు సరియైన విదంగా జవాబులు ఓటిం గ్ ద్వారా తెలియజేయాలనీ తెలియ జేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో సి.సి.లు. పి.విద్యాసాగర్, బి.రవీందర్, పి.గంగారాం, బి.మరియా, జి.శ్రీని వాస్, అర్బన్, రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు డి.గంగభవాని, యం.సత్తవ్వ, ఇంకా పలువురు గ్రామ సంఘం అధ్యక్షురాళ్లు, వి.ఓ.ఏలు తదితరులు హాజరయ్యారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**- జగిత్యాల ఎస్ఇ సుదర్శనం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని జగి త్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. మంగళవారం జిల్లా విద్యుత్ ఎస్ఇ సుదర్శనం విద్యుత్ కార్మిక సంఘం టీఆర్వీకెవిఎస్ యూనియన్ కలి సింది. వివిధ కార్మికుల సమస్యలపై ఎస్ఇ చర్చించి సానుకూలంగా స్పందించారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణు, జిల్లా కార్యదర్శి రాజావీరు, జిల్లాలోని జగిత్యాల, మెట్ పల్లి డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, మధు, దేవ రాజు, శ్రీధర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలు, రోడ్లపై వర్షం నీరు నిలువకుండ ప్రత్యేక చర్యలు

**- మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్**

ఖాళీ స్థలాలు, రోడ్లపై వర్షం నీరు నిలువకుండ పారిశుధ్య అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా మంగళవారం రోజు నగరంలో పర్యటించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న చిరు జల్లుల నేపథ్యంలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేసేందుకు అధికారులు సిబ్బందికి సలహాలు, సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అలుగునూరు ప్రాంతంలోని డ్యాం ఆనకట్ట సమీపంలో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ప్రకృతి వనంలో నర్సరీని సందర్శించి పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న పలు రకాల మొక్కలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ ద్వారా చేపట్టబోయే వన మహోత్సవంకు మొక్కలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, హరితహారం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.





ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేయాలన్నారు. నగరంలో ఎక్కడ చెత్త కనిపించకుండా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోడ్లు ఖాళీ స్థలాల్లో నీరు నిలువకుండ చర్యలు తీస్కోవాలన్నారు. వర్షం నీరు నిలువకుండ ఎప్పటికప్పుడు డ్రైనేజీల్లోకి మల్లించాలన్నారు. డ్రైనేజీ కన్వర్టర్ జంక్షన్ల వద్ద చెత్త చెదారం తొలగించి, డ్రైనేజీల్లో నీరు సులువుగా వెల్లేలా చూడాలన్నారు. ప్రధానంగా డ్రైనేజీల్లో సిల్ట్ లేకుండా తొలగించాలన్నారు. వర్షకాలం సీజన్ ప్రారంభం అయింది కాబట్టి డివిజన్ల వారిగా పరిశుభ్రతా పనులు మెరుగ్గా చేయాలని కోరారు. దోమల లార్వాలు పెరగకుండా నీటి గుంటలను తొలగించడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్ల వారిగా దోమలు పెరగకుండా స్ప్రే, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని, నీరు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసేలా చూడాలన్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాదులు రాకుండ చర్యలు చేపట్టాలన్నారు. విలీన గ్రామాల డివిజన్ల తో పాటు ట్రైబల్ ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలన్నారు. పారిశుధ్య విషయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తప్పక స్వీకరించి, సంబంధిత ప్రదేశాలను విజిట్ చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు ప్రకారం వెంటనే సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. డిజాస్టర్ అధికార సిబ్బంది సిద్ధంగా ఉండాలని, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కోవాలని కోరారు. అంతే కాకుండా వన మహోత్సవ కార్యక్రమానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని, మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి వివరాలు అందించాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో వర్షం నీరు నిలువకుండ చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. వర్షం నీరు డ్రైనేజీల్లోకి వెల్లె విధంగా ఫుట్ పాత్ దిగువ బాగంలోని నాలలను తెరిచి ఉంచాలని కోరారు. నగరంలో అన్ని ప్రధాన రహాదారుల్లో డివైడర్లు మీడియంలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వాటి సుందరీకరణ పనులు చేయాలని ఆదేశించారు. వర్షకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నగర ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్యం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం, మల్లూరు ఆలయ యాత్రకు ప్రత్యేక బస్

**- డిఎం రవీంద్రనాథ్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణం నుండి మేడారం, రామప్ప, లక్నవరం, మల్లూరు నరసింహ స్వామి ఆలయ యాత్రకు హుజురాబాద్ ఆర్టీసి డిపో నుండి సూపర్ లగ్జరి బస్సు సౌకర్యం ఈనెల 6న కలదని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ యాత్రకు వెళ్లే బస్సు హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు హుజురాబాద్‌కి చేరుకుంటుందని అన్నారు. సూపర్ లగ్జరీ బస్సు చార్జి పెద్దలకు 800 రూపాయలు, పిల్లలకు 500 రూపాయలుగా నిర్ణయించబడినదని ఆయన అన్నారు. యాత్రకు వెళ్లే ప్రయాణికులు అడ్వాన్స్ బుకింగ్ కొరకు 9959225924, 9704833971, 9247159535, 9177324963 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, సర్వీసు నెంబర్ 95517 ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాజీవ్ యువ వికాస్ పేరుతో ప్రభుత్వం మోసం

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో యువతను, నిరుద్యోగులను కాలం వెళ్లబుచ్చుతూ మోసం చేస్తుందని బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న యువతకు, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పేరుతో దరఖాస్తులు తీసుకొని మూడు నెలలు గడిచిన ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదని, కులం, ఆదాయం, రెసిడెన్సి సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు గురిచేసి ఇప్పుడు సరైన సమయానికి నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. వెంటనే వారు ఇచ్చిన హామీల్లో భాగంగా రాజీవ్ వికాస్ పేరుతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు

## భక్తి, శాంతి భావాలను పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో మెట్పల్లి ఇస్కాన్ కేంద్రం ఆద్వర్యంలో జగన్నాధ రథ యాత్ర ప్రారంభం సందర్భంగా జగి త్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొం దించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అడువల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్, డిష్ జగన్, శివ కేసరి బాబు, దుమాల రాజ్ కుమార్, కుసరి అనిల్, పిట్ట ధర్మరాజు, భోగ చిన్న జి ఆర్, కత్రోజ్ గిరి, రంగు మహేష్, పోతునుక మహేష్, రవి శంకర్, భక్తులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన గౌస్ బాబాకి సన్మానం


**సూర్య కరీంనగర్**

ఇంటెలిజెన్స్ విభా గంలో డీఎస్పీగా విశేష సేవలు అందించినా గౌస్ బాబా ఇటీవల అడిషనల్ ఎస్పీ (RIO)గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను వారి కార్యాలయంలో ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని, పూల బొకే అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, కోట రామస్వామి పాల్గొని అబినందనలు తెలియజేశారు.



## దుర్గాభవానీ అమ్మవారికి క్యారెట్ మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీదుర్గా భవానీ అమ్మవారిని క్యారెట్ మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతో పాటు భక్తులు పాల్గోన్నారు.

## అపోలో రీచ్ హాస్పిటల్‌లో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో రావు స్కూల్స్ విద్యార్థులు పాల్గొని అపోలో రీచ్ హాస్పిటల్స్ యొక్క వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ వేడుకలలో రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ఆరోగ్యంపై తమ యొక్క సందేహాలను డాక్టర్లచే నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ వేడుకలలో అపోలో రీచ్ హాస్పిటల్స్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, రావు స్కూల్ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో వైద్యుల దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




వైద్యో నారాయణో హరిః అని భావించే వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల యొక్క గొప్పతనాన్ని, ప్రజలకు, సమాజానికి వారందిచే సేవలు, కరోనాలో సైతం వారి సేవలు మరువలేనివి అని వివిధ రంగాలలో నిష్ణాతులైన వైద్యుల గురించి వివరించారు. పలువురు చిన్నారులు వైద్యుల వేషధారణలో చాలా చక్కగా వారి-వారి ప్రత్యేకతలను గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ మన ప్రాచీన వైద్య నిపుణులైన శుశ్రుతుడు, చరకుడు, భాస్కరాచారి మొదలైన వారు ధన్వంతరి వారసులని, వారిని స్మరించుకుంటూ ఇప్పటికీ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది అని, అందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి వైద్యపరంగా ఎన్నో సేవలు అందించి ఈ మధ్యే స్వర్గస్తులైన డాక్టర్.భూంరెడ్డి, డాక్టర్.సి.హెచ్.రవీందర్ రావు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**




జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్, మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే డాక్టర్ల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా. శ్రీలతచే విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వైద్యులను ప్రశంసించి, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా.ఇను గంటి ప్రసాదరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వికులు "వైద్యో నారాయణో హరి:" అన్నారని అనగా వైద్యులు దేవునితో సమాన మని, వారి సేవలు అనన్యమైనవని, రోగిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని అన్నారు. వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, రమణ, వి.యు. యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీ కృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల రద్దు

## - అయోమయంలో లబ్ధిదారులు

**సూర్య, వీణవంక**

రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ కాపీలను రేవంత్ ప్రభుత్వం రద్దు చేస్తుంది. దీంతో ఉన్న ఇల్లు కూల్చుకొని, బేస్ మెంట్ వరకు పిల్లర్లు నిర్మించిన తరువాత ఇల్లు రద్దు చేయడంతో లబ్ధిదారులు అయోమయానికి గురై ఆందోళన చెందుతున్నారు. 20 ఏళ్ల కింద ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఇంటి నిర్మాణానికి డబ్బులు తీసుకున్నారని కొన్ని, సిమెంట్ బస్తాలు తీసుకున్నారని మరికొన్ని ప్రొసీడింగ్ కాపీలను రద్దు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... వీణవంకకు చెందిన మారం లక్ష్మీ - బుచ్చయ్య, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సబ్బని సులోచన - రమేష్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవడంతో తమకున్న రేకుల షెడ్డుని కూల్చి, బేస్ మెంట్ వరకు పిల్లర్లు నిర్మిస్తున్న సమయంలో కార్యదర్శి వచ్చి మీరు గతంలో ఇందిరమ్మ ఇంటి కోసం డబ్బులు, సిమెంట్ బస్తాలు తీసుకున్నారని, ఇప్పుడు బిల్లులు రావని తెలపడంతో ఇంటి యజమానులు విస్తుత పోయారు. కేవలం వీణవంకలోనే 36 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవ్వగా, 11 మందికి బిల్లులు రావని చెప్పారని, ముందే చెప్పి ఉంటే ఉన్న ఇంటిని కూల్చేవాళ్లం కాదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో 20 ఏళ్ల కింద సిమెంట్ బస్తాలు తీసుకుంటే ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రద్దు చేయడం ఏంటని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ బ్రతుకులు రోడ్డు పాలు చేసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయండి.

## - వర్షాలు, వరద ప్రభావం పై ప్రజలను అప్రమత్తం చేయాలి - ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసలు.

## - నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**

సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని గుర్తించి వారిపై కొత్తగా రౌడీ షీట్స్ నమోదు చేయాలని జిల్లా అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడం ద్వారా కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందన్నారు. నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు. రాబోవు రోజుల్లో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై




ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ ఉత్సవ విగ్రహ తయారీ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి.గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన విగ్రహ తయారీ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ చూడాలని, విగ్రహాలు తయారు చేసే క్రమంలో లేదా వాటిని తరలించే క్రమంలో జరిగే ప్రమాదాల గురించి తయారీదారులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖ వారితో సమావేశం చేసుకుంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబధిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలు అందించారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ సూచించారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పిలు వెంకటరమణ, రఘు చంధర్, రాములు, డి సి ఆర్ బి, ఎస్ బి, ఐటీ కోర్, సిసిఎస్, ఐ టి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు, సి.ఐ లు సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్ , ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నేరస్తునికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**సూర్య- సుల్తానాబాద్**

ఫోక్సో కేసులో నిందితునికి పదేళ్ల కారాగార జైలు శిక్షతోపాటు 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం పెద్దపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఓ యువతి ఇంటర్ పూర్తి చేసి ఇస్త్రాకుల కంపెనీలో పనిచేసుకుంటూ ఉండేది. కంపెనీకి వెళ్లేటప్పుడు నిందితుడు షేక్ అన్వర్ పరిచయమై వెంటపడి మాయమాటలు చెప్పి కొద్దిరోజులు శారీరకంగా అనుభవించినాడు. పెళ్లి చేసుకోమని యువతి అడగగా నిందితుడు దాట వేయడంతో యువతి తన తల్లికి చెప్పుకోగా బాధితురాలు తల్లి 2018 లో అప్పటి ఎస్సై రాజేష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినారు. పోలీసులు విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. తదుపరి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసి పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో కేసు విచారణ జరిగగా ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు షేక్ అన్వర్ నేరం చేసినట్లు రుజువు కావడంతో జడ్జి సునీత నేరస్తుడికి 10 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష తో పాటు వేల రూపాయల జరిమానా విధించారు.

# పార్లమెంటు స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఉమ్మడి నిజాంబాద్ జిల్లా, నిజాంబాద్ పార్లమెంటు స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్, జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ ల తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి మొదటి సారి విచ్చేసి విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ని కలిసి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ.. యువకుడు మృతి..!

## - ఆన్ లైన్ గేమ్స్ ఆడవద్దంటూ తల్లిదండ్రుల మందలింపు

## - గడ్డి మందు తాగిన యువకుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెకు చెందిన పిల్లి అజయ్ (24) అనే యువకుడు హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా తమ కుమారుడు అజయ్ సెల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ గేమ్ లు ఆడుతుండే వాడని పలుమార్లు మందలించగా ఇల్లు విడిచి వెళ్ళిపోగా ఆచూకీ తెలుసుకుని ఇంటికి తీసుకురావడం జరిగిందని, ఇదే క్రమంలో మళ్ళీ ఆన్ లైన్ గేమ్స్ ఆడటం మొదలు పెట్టాడని ఆడవద్దు అని తల్లిదండ్రులు మందలించారని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే గత నెల 29న గుండారం - రాజాపూర్ శివారు లో తమ కుమారుడు అజయ్ గడ్డి మందు తాగడని సెల్ ఫోన్ ద్వారా తన స్నేహితులకు చెప్పగా వారి ద్వారా మాకు సమాచారం తెలిసిందని పేర్కొన్నారు. వెంటనే తమ కుమారుడు ఉన్న ప్రదేశానికి వెళ్లి అక్కడి నుంచి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ కు అదే రోజు మెరుగైన చికిత్స కోసం తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న తమ కుమారుడు మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి పిల్లి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కంపు కొడుతున్న పబ్లిక్ టాయిలెట్స్.. మాంసం వేస్టేజీను రోడ్లపైనే వేస్తున్న వైనం

## - సరైన సౌలతుల్లేక జనాలకు ఇబ్బందులు

## - నిర్వహణ కరువు

## - టాయిలెట్స్ రూములో కంప వేసిన వైనం

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ పట్టణంలో మటన్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన పబ్లిక్ మూత్రశాల నిర్వహణ,పర్యవేక్షణ కరువై కంపు కొడుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలోనే బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మటన్ షాపులు,హెయిర్ సెలూన్ షాప్, బెల్ట్ షాప్ ఉన్నాయి.బెల్ట్ షాప్ కి వచ్చిన మందుబాబులు ఏకంగా రోడ్లపైనే కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. డోర్ల సౌకర్యం, సానిటైజేషన్, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో బహిరంగంగా దాని ప్రక్కనే మలమూత్ర విసర్జన చేస్తున్నారు. చుట్టుపక్కల షాపు వారు, ఆ ప్రాంత ప్రజలు దుర్వాసనతో నరకం చూస్తున్నారు.నిత్యం వందలాదిమంది ప్రజలు సంచారించే ప్రాంతం కావడంతో దుర్వాసనకు మరింత ఇబ్బందులు పడుతున్నారు.అసలే వానాకాలం కావడంతో ఈగలు,దోమలు వ్యాప్తి చెంది అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలుసార్లు పలు వార్త పత్రికల్లో ప్రచురించిన చర్యలు శూన్యం.సంబంధిత అధికారులు తరితగతిని స్పందించి చేర్యాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సహకార సంఘాల ప్రాముఖ్యతకు ఐక్య రాజ్య సమితి గుర్తింపు

## - జిల్లా సహకార అధికారి రామానుజ ఆచార్యులు

**సూర్య, చొప్పదండి**

అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం క్రిబ్ కో సంస్థ వారు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లి చొప్పదండిలో తాజా మాజీ సంఘ పాలక వర్గం,రైతులతో సమావేశాన్ని ఏర్పరిచారు.ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు,సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని ఐక్య రాజ్య సమితి సహకార సంవత్సరం గా గుర్తించడం శుభ పరిణామం అన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాలు జరపడం పట్ల సహకార రంగం ద్వారా జరిగే సేవలను,సహకార సంఘాల అవసరాన్ని మరింత విస్తృతంగా రైతులకు చేరవేయగలమని తెలిపారు.మన సంఘం ద్వారా రైతులకు కావలసిన స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక రుణాలను, ఎరువులను ,పురుగు మందులను సకాలంలో అందిస్తున్నామని, క్రిబ్ కో కంపెనీ వారు




అవసరాన్ని బట్టి సకాలంలో ఎరువులను పంపిస్తున్నారని తెలిపారు.రైతులందరూ క్రిబ్ కో కంపెనీ ఎరువలనే వాడాలని సూచించారు .త్వరలో సంఘం స్వంత భూమి 5 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంటు ను నిర్మించి రోజుకు 4500 యూనిట్లను ప్రభుత్వానికి అమ్మి సంఘానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు, అలాగే సంఘం ఆర్జించే లాభాల్లో రైతులకు 10% డివిడెంట్ రూపంలో ఇస్తున్నామని తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు మాట్లాడుతూ సహకర సంఘాల ప్రాముఖ్యతను ప్రతి పౌరునికి విద్యార్ది దశనుండే క్యాంపులు నిర్వహించి వాటి అవసరాన్ని తెలియజేయాలని సూచించారు. రైతులు విధిగా భూసార పరీక్షలు నిర్వహించాలని తద్వారా మన భూమిలో ఏ ఎరువు ఎంత మోతాదులో వేయాలో మనకు తెలుస్తుందని,తద్వారా పెట్టు బడిని తగ్గించవచ్చని తెలిపారు. క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ మాట్లాడుతూ భూసార పరీక్ష లు చేసుకొని అవసరం మేరకే ఎరువులు వాడాలని తెలిపారు. క్రిబ్ కో కంపెనీ లాభాపేక్ష లేకుండా సహకార సంఘాలకు ఎరువులను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ ,డైరెక్టర్లు కళ్లెం లక్ష్మా రెడ్డి,గుర్రం ఆనంద రెడ్డి,మంగళారపు మల్లారెడ్డి,నాంపల్లి మల్లయ్య మాజీ సహకార అధికారి గుర్రం ఇంద్రసేన రెడ్డి,రైతులు గుర్రం రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రమణ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం నగరానికి కొత్త వెలుగులు

## - ప్రజలకు భద్రతను పెంచేందుకు సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ -శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నగరానికి కొత్త వెలుగులు తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా రోడ్డు మధ్యలో ఉండే డివైడర్ మీద వీధి దీపాలను అమర్చడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. రాత్రి వేళల్లో రోడ్డుపై వాహనదారులకు, పాదచారులకు ఇవి వెలుతురునిస్తాయని, తద్వారా భద్రతను పెంచుతాయని తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం టియుఎఫ్ఐడిసి నిధులు రూ. 2.20 కోట్లతో ఇక్కడి ఎన్టీపీసీ సర్కిల్ నుండి ఆర్ఎఫ్ సిఎల్ వరకు నిర్మించిన సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ వీధి దీపాలను రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ, ఆర్ఎఫ్ సిఎల్ ఫ్యాక్టరీలకు వెళ్లే రహదారులు సరిగ్గా లేక ఖాజీపల్లి, మాతంగి కాలనీ, ప్రగతి కాలనీ, గౌతమినగర్ ప్రాంతాలకు చెందినవారు రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలు సందర్భాల్లో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లో చీకట్లు తొలగించి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక దృష్టి సారించి సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు ఎల్ఇడిలను కూడా ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అనంతరం సెంట్రల్ మీడియన్ లో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మొక్కలు నాటారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానందం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, బాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా ఇల్లందుల విజయ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందుల విజయ్ కుమార్‌ను పలువురు శాలువాతో సన్మానించి బోకే అందించారు.



## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో జాతీయ వైద్యుల,చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు

### - ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహణ

**సూర్య, కరీంనగర్**

వైద్య వృత్తి ఆదర్శనీయమైనదని... మానవజాతికి ఒక గొప్ప వరం లాంటిది అని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో వేడుకగా నిర్వహించి నటువంటి డాక్టర్స్ డే, చాంటెడ్ అకౌంటెంట్స్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డా. బీసీ రాయి జయంతిని పురస్కరించుకుని భారత దేశవ్యాప్తంగా డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని, వారు చేసిన సేవలకు భారతదేశ ప్రభుత్వం గుర్తించి వారి పేరిట ఈ వేడుకలను నిర్వహించడం ద్వారా వైద్య వృత్తిని సమాజంలో గుర్తించబడినదని తెలిపారు.వైద్యులు అన్ని వేళల్లో సేవలు అందిస్తూ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా అంకితభావంతో మానవ జాతికి వారు చేసేటువంటి సేవలు ఎనలేనివని, ప్రశంసనీయ మైనవని కొనియాడారు. వేడుకలలో భాగంగా భగత్ నగర్ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నాగేలి సాంబయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు నాగేలి సాంబయ్య కి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకేశి రవీందర్, నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్, మాజీ ఎంపీటీసీ రొడ్డ శ్రీనివాస్, దర్ముల రాజ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు బుద్దె ఉదయ్, సైండ్ల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



## ఐసోటీమ్ సేవలు అభినందనీయం

### - ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న రోగులకు మానవతా దృక్పథంతో రక్త దానం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ అయిన ఐసో టీం సేవలు అభినందనీయమని, రక్తదానం కోసం దాతలు ముందుకు రావాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నగరంలోని కమాన్ చౌరస్తాలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసోటీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త నమూనా నిర్ధారణ క్యాంపుకు గులాం అహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. గడచిన 20 సంవత్సరాలుగా ప్రజల రక్త నమూనాలను నిర్ధారించి, రక్త పరీక్ష క్యాంపులు నిర్వహిస్తున్న ఐసో టీం వ్యవస్థాపకుడు ఘనుశ్యామ్ ఓజా తో పాటు అతడి టీం సభ్యుల అభినందించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్ధారణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసోటీమ్ సభ్యులు ముబశ్శిర్, రేవంత్, యూసుప్, ఇంతియాజ్, యునూస్, పలువురు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఐసిలో ఏఐఐ ఈఏ పాత్ర గొప్పది

**సూర్య, హుజురాబాద్**



ఎల్ఐసి అభివృద్ధిలో సేవలందించ డంలోఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యుల పాత్ర గొప్పదని హుజురాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు . మంగళవారం హుజురాబాద్ ఎల్ఐసి కార్యాలయ ఆవర ణలో ఏఐఐ ఈ ఏ 75వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా ఐ సిఈ యు అధ్యక్షులు కుమారస్వామి జెండా ను ఆవిష్కరించారు,అనంతరం మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ... ఉద్యగుల హక్కుల కోసం, ఉద్యోగుల, సంక్షేమం కోసం, ఈ ఆల్ ఇండియా ఇన్స్యూెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 1951లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇండియా లోనే అతి పెద్ద, కార్మిక వర్గాన్ని, ఏర్పాటు చేసుకోవడంతో పాటు, సేవ కార్యక్రమాలలో కూడా పాల్గొంటు ముందుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి.సమ్మయ్య, ఆఫీసర్లు, యూనియన్ సెక్రటరీ చందర్ కోశాధికారి, కుమాస్వామి, సహాయ కార్యదర్శులు రుషిత్ రెడ్డి, అంజలి, జనరల్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొన్నారు

## విధులలో చేరిన సోలార్ జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**


సింగరేణి సోలార్ జీఎంగా బి.సీతారామమ్ మంగళవారం విధులలో చేరారు. సింగరేణి కార్పొరేట్ లో ట్రాన్స్పోర్ట్ జీఎంగా పనిచేసిన ఆయనను సోలార్ జీఎంగా బదిలీ చేశారు. తన ఛాంబర్ లో పూజలు నిర్వహించి విధులలో చేరారు.



## అందరి సహకారంతోనే స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యం

### - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అందరి సహకారంతో స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యమవుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల లో విద్యార్థులకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని తద్వారా శుభ్రమైన హుజురాబాద్ సాకారం అవుతుందని అన్నారు. హెచ్ఎం తిరుమల మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆసియా ఈశ్వర్ రెడ్డి రాములు మారుతి అవస్థి శుక్ల శోభారాణి నందం స్వామి రావు తదితరులు పాల్గొన్నారు

## వైద్యులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావు పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ 320జీ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం లయన్స్ క్లబ్ పతాకా విష్కరణ చేయడం చేశారు.డాక్టర్స్ దేను పురస్కరించుకొని ప్రభుత్వ హాస్పిటల్ లోడాక్టర్ గ్రీష్మణ్య,డాక్టర్ అరుణ, డాక్టర్ మౌనిక, మరియు ప్రతిమ హాస్పిటల్ డాక్టర్స్ 4గురు డాక్టర్లులను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.పోస్టల్ డే సందర్బంగా శ్రీనివాస్ బీపీఎం శేఖర్ పోస్టుమాన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, పి మోహన్ మైక్రో క్యాబ్నెట్ మెంబెర్ గోలి మధుసూధన్ రెడ్డి, క్యాబినెట్ మెంబర్స్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, కే వెంకటరమణ, డైరె క్టర్స్ చాడ దామోదర్ రెడ్డి, కే రాజిరెడ్డి, యం సత్యనారాయణరెడ్డి, ఏ శ్రీని వాస్ రెడ్డి, యం అనంతరెడ్డి, వి శ్రీనివాస్, పి మల్లారెడ్డి, ఏ రాజిరెడ్డి, యాళ్ల వీరారెడ్డిలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## - సిఐటియు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 9వ తేదిన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్ల రమేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9న హుజురాబాద్ పట్టణ కేంద్రంలో సమ్మెను పురస్కరించుకొని కార్మికులు ర్యాలీ ఘనంగా నిర్వహించాలని అన్నారు. శతాబ్ద కాలంగా భారత కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, దీన్ని నిరసిస్తూ జులై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు నిచ్చాయని అన్నారు. కోడ్స్ అంటూ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి భద్రత కోల్పోతారని, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అప్రెంటిస్, ట్రైన్ లు వంటి రూపాలతో వివిధ పథకాల కింద పని చేస్తున్న కార్మికులు ఎవరిని క్యాసువలైజ్ చేయరాదని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కనీస పెన్షన్ రూ. 9,000 ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు, అర్హత పై సీలింగ్ లను తొలగించాలని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను, రైల్వే, విమాన సేవలు, బ్యాంక్స్, ఇన్సూరెన్స్, బొగ్గు గనులు ప్రైవేటీకరణ విరమించుకోవాలని అన్నారు. పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కోశాధికారి జి. రాజేశం, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, సిఐటియు జిల్లా నాయకులు కదిరే రమేష్, పళ్ళ తిరుపతి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు అజ్జు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చిన్న నాటి మిత్రుడు ... ఆదుకున్న స్నేహితులు

**సూర్య, చొప్పదండి**



వారందరూ చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. ఆడుతూ పాడుతూ బాల్యం గడిపారు. అనంతరం ఉన్నత విద్య కోసం కొందరు, వ్యాపార నిమిత్తం మరి కొందరు ఇతర రాష్ట్రాలు, దేశాలలో ఎక్కడెక్కడో స్థిర పడ్డారు.అయితే అందులో ఒక మిత్రుడు అనారోగ్యం బారిన పడి ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నాడని, మంచానికే పరిమితం అయ్యాడని తెలుసుకున్నారు. చిన్న నాటి స్నేహితులు అందరూ కలిసి అండగా నిలిచారు. వివరాల్లోకి వెలితే చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెపెల్లి విజయ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యాడు.పలు ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటు లక్షల రూపాయలు ఖర్చు చేసాడు. చివరికి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ మంచానికే పరిమితం అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు విజయ్ పరిస్థితి చూసి ఆవేదన చెందారు. మిత్రులందరికి సమాచారం అందించి అందరు కలిసి 43,000 రూపాయలు పోగు చేసి మంగళవారం విజయ్ కి అందచేశారు.ఈ కార్యక్రమంలో సాంబారి శ్రీనివాస్,పచ్చునూరి తిరుపతి, డాక్టర్ ముద్దం నరేంద్ర గౌడ్,తాటిపెల్లి శివ,గుండేటి కనకరాజు,రుద్ర సుధాకర్ పాల్గొన్నారు. కాగా తనను గుర్తు పెట్టుకొని ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన చిన్న నాటి మిత్రులకు విజయ్ కుటుంబం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ డే

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి పట్టణంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్లో మంగళవారం నేషనల్ డాక్టర్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు డాక్టర్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనా రాయణ మాట్లాడుతూ ప్రజలకు మంచి ఆరోగ్యం, వైద్య సేవలు అందించే పవిత్ర వృత్తి లో ఉన్న వైద్యులను గుర్తించి సన్మానించడం లయన్స్ క్లబ్ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.డాక్టర్ బి.సి. రాయ్ జయంతిని పురస్కరించుకుని 1962లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జులై 01న జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన,రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, సెక్రటరీ సిరిపురం రాజు, కోశాధికారి పిట్టల వెంకటేష్, జోన్ చైర్మన్ చింతల రవి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి , పెద్ది లక్ష్మీ కాంతం, తాటికొండ శ్రీనివాస్ ,తొడుపునూరి లక్ష్మయ్య ,వల్లాల జగన్, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం, మాదూరి శ్రీనివాస్, తాటి పెల్లి శివ కుమార్,వైద్యులు పాల్గొన్నారు.

## సేమ్స్ ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని ప్రగతి పాఠశాల విద్యార్థులు సిమ్స్ ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు కే.భవ్యశ్రీ, విద్వాన్, సిహెచ్.కార్తికేయ స్టేట్ లెవెల్‌లో ర్యాంకులు సాధించగా వారిని హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఉన్నత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలను తట్టుకునేలా సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను శాలువాతో సత్కరించి మెమెంటులతోపాటు నగదు బహుమతిని అందజేశారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో కూడా ఘనంగా సన్మానించారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## 3 నుండి ఉచిత నేత్ర వైద్య శిబిరాలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 3వ తేది నుండి 7వ తేది వరకు హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని నిరుపేదలకు ఎలాంటి నేత్ర సమస్యలు ఉన్న బాగు చేయాలని సదుద్దేశంతో శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ జయన్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈనెల 3వ తేది గురువారం జూపాక, 4వ తేది శుక్రవారం సిర్సపల్లిలో, 5వ తేది శనివారం పోతిరెడ్డి పేటలో, 7వ తేది సోమవారం చెల్పూర్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. నేత్ర సమస్యలున్న వారు తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని, పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తామని, అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాల నేతల అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నా..

### - శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి ముందు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని ధర్నాకు పిలుపునిచ్చిన ఐక్య విద్యార్థి సంఘాల నాయకులను అర్ధరాత్రి నుండి అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నని శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ అన్నారు.అరెస్టు చేసిన విద్యార్థి సంఘనేతలను తక్షణమే విడుదల చేయాలని చుక్క శ్రీనివాస్ డిమాండ్ చేశారు.విద్యా శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి విద్యావ్యవస్థలో ఉన్నటువంటి సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడదాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సిగాసి కెమికల్ ఫ్యాక్టరీలో మరణించిన కుటుంబాలకు కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

-నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీ ని సీజ్ చేయాలి

-ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**




సంగారెడ్డి జిల్లా సిగాసి కెమికల్ ఫ్యాక్టరీలో మరణిం చిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని ఐఎఫ్టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియూ)రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పరిధిలోని 8వ కాలనీ లో నిరసన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఐఎఫ్టియూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారని, మరి కొంత మంది కార్మికులు క్షతగాత్రులైనారని తెలిపారు. దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని, అట్టి ఫ్యాక్టరీ పై అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదానికి కారణమైన సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.నరేష్, బి.అశోక్, జిల్లా నాయకులు ఐ.రాజేశం, ఎం.కొమురయ్య , కాంపెల్లి మల్లేశం, ఈ.లింగయ్య, ఎస్.నాగరాజు, కే.రాజేశ్వరి, జి.స్వామి, కె.రాయమల్లు, రేశ్వంతు, పెద్ద లక్ష్మి ,రజిత, చిన్న లక్ష్మి , జి.కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై జిల్లా జేఏసీకి వినతిపత్రం

**సూర్య, కరీంనగర్**



అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటు న్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు, జిల్లా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ వినతిపత్రాన్ని అంగన్వా డీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు లలిత మేరీ, స్వరూప, లక్ష్మి, భాగ్యలత, కృష్ణవేణి ఆధ్వర్యంలో సమర్పించారు. లేఖలో మేనిఫెస్టో ప్రకారం జీతం అమలు చేయాలి.. రిటైర్మెంట్ సమయంలో టీచర్‌కు 2 లక్షలు, ఆయాలకు 1 లక్ష చెల్లించాలి...రిటైర్మెంట్ నెల నుండే ఆసరా పెన్షన్ అమలు చేయాలి. ..ఉద్యోగ భద్రత కల్పించి, 60 ఏళ్ల వయస్సు పైబడి రిటైర్ అయిన వారికి కారుణ్య నియామకాలు చేపట్టాలి....ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి..ఆయాలకు సీనియార్టీ ప్రకారమే టీచర్‌గా ప్రమోషన్ ఇవ్వాలి....అర్హులైన అంగన్వాడీ టీచర్లను సూపర్వైజర్ పోస్టులలో నియమిం చాలి....ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పిల్లలు తప్పనిసరిగా అంగన్వాడీలలో చేరాలి...అంగన్వాడీలకు నాణ్యమైన ఆహారం, సమగ్ర వసతులు కల్పించా లి....2026, 2027 సంవత్సరాలలో వేసవి సెలవులను ప్రారంభం నుండి ఇవ్వాలి...గౌరవ వేతనం కాదు, కనీస వేతనం కావాలి...పనిభారం తగ్గించి, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్వాడీలను అభివృద్ధి చేయాలి...ఐదు ఏండ్ల లోపు పిల్లలను ప్రైవేట్ స్కూళ్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలి ...వయ సుతో సంబంధం లేకుండా ఆయాలకు సీనియార్టీ ఆధారంగా టీచర్ పోస్టు లలో పదోన్నతులు ఇవ్వాలి అని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలను కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంగెం లక్ష్మణ్ రావు, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, కోట రామస్వామి, పలువురు అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్. రామచందర్ రావుకి కరీంనగర్ నగర ప్రజల పక్షాన మాజీ మేయర్, బీజేపీ నాయకులు సునీల్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.గత 40 సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో వారు భారతీయ జనతా పార్టీలో వివిధ హోదాలో పని చేసి, ఒక సీనియర్ నాయకుడుగా, ఒక మాజీ శాసన మండలి సభ్యునిగా ప్రజలకు సేవ చేసినటువంటి నాయకులు,ఒక కమిట్మెంట్,ఒక విజన్ తో పని చేసే నాయకుడు కాబట్టి, వారి నాయకత్వంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికలు వచ్చిన కూడా వారి నాయకత్వం లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించాలని కోరుతూ.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన వారికి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. వారి ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# కరీంనగర్‌ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

**- ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో నిధులు మంజూరు చేయిస్తా**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**- మున్సిపల్ కమిషనర్ ,పోలీస్ కమిషనర్ సన్మానించిన రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ముందుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.నగరాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. మంగళవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నీ మున్సిపల్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేందర్ రావ్ వెంట మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నేతలు ఉన్నారు.



ఈ సందర్భంగా రాజేందర్ రావు శాలువాతో కమిషనర్ ను సన్మానించారు. అనంతరం కరీంనగర్లో అభివృద్ధి పనులు.. పెండింగ్లో ఉన్న పనులు, తాగునీటి సరఫరా, డంపింగ్ యార్డ్ సమస్య, శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తో రాజేందర్ రావు మాట్లాడారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రహదారులు, మురికి కాలువల్లో నీరు నిలవకుండా చూడాలని రాజేందర్ రావు సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధికి కావాల్సిన నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసన్న వైద్యులు అంజన్ కుమార్, చాడగొండ బుచ్చిరెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, సరిల్ల ప్రసాద్, ఆర్ష మల్లేశం, భూమా గౌడ్ పిట్టల శ్రీనివాస్ మడుపు మోహన్ టేలా భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



**- పోలీస్ కమిషనర్ కు ఘన సన్మానం**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి అత్యుత్తమంగా సేవలు అందిస్తున్నందుకు సిపిని రాజేందర్ రావు అభినందించారు. భూకబ్జాలతో పాటు ఇతర నేరాలకు సంబంధించి మరింత ఉక్కుపాదం మోపాలని సిపిని కోరారు. భూ కబ్జాలు చేయాలంటేనే నిందితుల్లో వణుకు పుట్టేలా పోలీసులు పకడ్బందీగా వ్యవహరించాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై రాజేందర్ రావు సిపితో చర్చించారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గార్డెన్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ పార్లమెంటు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి ప్రభుత్వ సలహాదారు మాజీమంత్రి షబ్బీర్ అలీ ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ మదన్మోహన్ రావు లు విచ్చేయగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన హైదరాబాద్లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్నారు కావున కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ మదన్మోహన్ రావు లు విచ్చేయగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా వెంకటస్వామి..

**సూర్య మెట్‌పల్లి:-**



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా కోటగిరి వెంకటస్వామిని నియమిస్తూ కమిటి చైర్మన్ పొన్నం అశోక్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో టీపీసీసీ లీగల్ సెల్,హ్యూమన్ రైట్స్, సమాచార హక్కు విభాగం జాయింట్ కన్వీనర్ గా నియమించగా ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా ఉత్తర్వులు జారీ చేశారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎం.ఐ.ఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులకు సన్మానం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



నేడు కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో తమ అమూల్యమైన సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది డాక్టర్ ఇంతియాజ్ అలీ సి.ఎస్.ఎస్, డాక్టర్ సునీత సి.ఏ.ఎస్, డాక్టర్ వినోద్, డాక్టర్ ఎస్ లక్ష్మి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ గంగాధర్ లను "జాతీయ వైద్యుల దినోత్సవం" సందర్భంగా మజిలీస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ బ్రాంచ్ కోరుట్ల అధ్యక్షులు ఎండి రఫీ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల సమీక్షంలో ఘనంగా సన్మానించుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఎం.ఐ.ఎం పార్టీ కోరుట్ల అధ్యక్షులు ఎండి రఫీ మాట్లాడుతూ వైద్యో వృత్తి చాలా గొప్ప వృత్తి, ప్రజలకు రాత్రి దినము లేకుండా ప్రజల యొక్క మంచి ఆరోగ్యం కొరకు కృషి చేస్తున్నటువంటి వైద్యులకు నేటి రోజున మా వంతు సన్మానించడం, అభినందనలు తెల్పడం చాలా గర్వకారణం అని ఆయన అన్నారు.ఇట్టి ఈ కార్యక్రమంలో ఎండి రఫీ పట్టణ అధ్యక్షులు, అబ్దుల్ వాజిద్ కార్యదర్శి, అబ్దుల్ రహీం సహాయ కార్యదర్శి, ఎండి నిజాం, మహమ్మద్ చాంద్ పాషా, సమీర్, ఎండి ఫయాజ్, అబ్దుల్ హాఫీజ్, ఎండి సల్మాన్, ఎండి మోయిన్, ఎండి షషకిల్, హాజీ, అర్మాన్, తల్హా ఆసిమ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల గనిలో మూడు నెలల్లో 39 వేల టన్నుల ఉత్పత్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో ఏప్రిల్ నుంచి జూన్ నెలాఖరు వరకు 1.25 లక్షల టన్నులకు గాను 39 వేల టన్నులు తీసి 31 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని, 10 వేల టన్నుల బొగ్గు రవాణా చేశామని ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి జూన్ నెలలో నిర్దేశించిన 0.95 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.12 లక్షల టన్నులు అనగా 13 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదే విధంగా 0.10 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగం లో చేరుతున్న వారు సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని జూలై 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## ఇల్లంతకుంటలో బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య, ఇల్లంతకుంట**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నరపరాజు రామచంద్ర రావు నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలను మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిజెపి నాయకులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల మద్దతు,పార్టీ నిబద్ధతకు ప్రతిరూపంగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచంద్ర రావు శుభాకాంక్షలు తెలిపారు.వారి నాయకత్వం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి, న్యాయ పోరాటాలకు నూతన ఒరవడిగా మారుతుందన్నారు. తెలంగాణలో బిజెపి, మనమోదీ ఆశయాలను మరింత బలపరుస్తూ వారి సారథ్యంలో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు పాటుపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తక్క,మాజీ అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు చిమ్మరగొట్టే శ్రీనివాస్, క్రియాశీల సభ్యులు పినకాసి అనిల్, బూత్ అధ్యక్షులు పిల్లి గోపి, తుమ్మనపల్లి కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీ-3 లో మూడు నెలల్లో 14.94 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**- జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో ఏప్రిల్ నుంచి జూన్ నెలాఖరు వరకు 16.30 లక్షల టన్నులకు గాను 14.94 లక్షల టన్నులతో 92 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు తెలిపారు. అదే విధంగా 117.50 లక్షల క్యూబిక్ మీటర్లకు 80.23 లక్షల క్యూబిక్ మీటర్లతో 68 శాతం మట్టిని తీయడం జరిగిందని తెలిపారు. 18 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని తెలిపారు. జూన్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.09 లక్షల టన్నులతో 85 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 31.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను 20.53 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 65 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదే విధంగా 5.41 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూన్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.23 లక్షల టన్నులు అనగా 80 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.86 లక్షల టన్నులు అనగా 93 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్ష కాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

**- ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి**

**- మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, మంథని**

ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 మంది వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటు లో ఉండటం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని



ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**సూర్య, కరీంనగర్**

అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ లో జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘనంగా సన్మానం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.వైద్య వృత్తి గొప్పతనాన్ని, సమాజంలో వారి పాత్రను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ఉపన్యాసాలు ఈ వేడుకలకు ప్రాణం పోశాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ, వైద్య నిపుణుడు డాక్టర్ సుమన్ తమ జీవితానుభవాలు పంచుకుంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. వారు చెప్పిన మాటలు విద్యార్థుల మనసుల్ని ఆకట్టుకున్నాయి. అనంతరం పారమిత పాఠశాలల ఛైర్మన్ డా. ఈ. ప్రసాద రావు మాట్లాడుతూ"డాక్టర్స్ అనేవారు మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాదు, జీవితం మీద ఆశను కూడా నింపుతారు. వారి సేవలు అపారమైనవి. ఈ రోజు మన విద్యార్థులు డాక్టర్స్ డే జరుపుకుంటూ, వారిపట్ల గౌరవాన్ని చూపించడాన్ని చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకర్ మాట్లాడుతూ, "వైద్యులు తమ శ్రమతో వేలాది ప్రాణాలకు వెలుగుని ఇవ్వగల దైవస్వరూపులు. వారి సేవను గుర్తించే రోజు ఈ డాక్టర్స్ డే," అని పేర్కొన్నారు.వైద్యుల సేవల పట్ల గౌరవాన్ని చాటేందుకు, ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేయడం ఈ వేడుకలో విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.యు. ఎం. ప్రసాద్, బయోలజీ ఉపాధ్యాయులు కే. వెంకటేష్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించారు.

## ట్రాక్టర్లు కేజ్ వీల్లతో రోడ్లపైకి వస్తే జరిమానా తప్పదు -తహశీల్దార్

**సూర్య, జూలపల్లి**



కేజ్ వీల్ ట్రాక్టర్లు రోడ్డు పైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జక్కని స్వర్ణ హెచ్చరించారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల కేంద్రంతోపాటు పెద్దాపూర్, తెలుకుంట గ్రామాలకు చెందిన ఆరుగురు ట్రాక్టర్ యూనియనుల ప్రతినిధులు,మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్ల పై నడపడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతాయని అన్నారు. ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని,ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్లపై నడపవద్దని పెద్దపల్లి జిల్లాలో రోడ్లపై కేజ్ వీల్స్ వాడటం పూర్తిగా నిషేధించబడిందని ఎవరైనా ట్రాక్టర్ యజమానులు కేజ్ వీల్స్ రోడ్లపైకి తీసుకువస్తే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మొదటిసారి రూ.5వేలు, రెండవసారి రూ.10 వేలు,వ మూడవసారి రూ.20 వేలు జరిమానా విధిస్తా మని,సంబంధిత మోటార్ వాహనాల చట్ట నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయబడుతుందన్నారు. సమావేశానికి రాని 10 గ్రామాల ట్రాక్టర్ యజమానులకు తెలిసేలా గ్రామంలో దండోరా వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపిఓ అనిల్ రెడ్డి,ఎస్సై సనత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామిడి సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

జీడీకే-10వ గనిలో పనిచేస్తున్న రామిడి వెంకటేశ్వర్లు సేవలు గణనీయమని క్వాలిటీ జీఎం డెబ్బులాల్ బైద్య, 11 ఏ గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ లు అన్నారు. ఏపిఎ డివిజన్ పరిధిలోని జిడికే-10వ గనిలో హెడ్ ఓవర్ మెన్ పనిచేస్తున్న రామిడి వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందగా గనిపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిడి వెంకటేశ్వర్లు దంపతులను క్వాలిటీ జీఎం డెబ్బులాల్ బైద్య, 11ఏ గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సుధాకర్, ఫిట్ ఇంజనీర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**

నగరంలోని కట్టరాంపూర్లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు డాక్టర్స్ డే సందర్భంగా నగరంలోని మెడికవర్ హాస్పిటల్ సందర్శించి, హాస్పిటల్ లోని డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే డాక్టర్స్ అందరూ విద్యార్థులతో తమ అమూల్యమైన సమయమును వెచ్చించి, విద్యార్థులందరికీ ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగింది. అలాగే పాఠశాల కరెస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మెడికవర్ హాస్పిటల్ యొక్క డాక్టర్స్ అందరికీ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే అడిగిన వెంటనే ఇట్టి అవకాశాన్ని, వారి అమూల్యమైన సమయాన్ని మా విద్యార్థులతో పంచుకున్నందుకు మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ అందరికీ మరియు సిబ్బందికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గున్నాల అర్చన, ఇంచార్జ్ సందీప్, అధ్యాపక బృందం,






## కోర జాన్సన్, ఎ.ఎన్.సి పాఠశాలల్లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**సూర్య, కరీంనగర్**

జూలై 1 వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వైద్యుల ప్రాముఖ్యతని తెలిపే ఉపన్యాస్యాలు, నాటికలు, నృత్యాలను ప్రదర్శించారు. తదుపరి. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి పాల్గొని వివిధ రకాల నాటికలనీ ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. తదుపరి వారు మాట్లాడుతూ.వైద్యులు వివిధ రకాల వ్యాధులను నిర్ధారించి వారు మనలను ఆరోగ్యవంతులుగా చేయడానికి కృషి చేస్తారని ఆరోగ్యకరమైన జీవనశైలిని గడపడానికి సలహాలు సూచనలు ఇస్తారని వీరు సమాజానికి సేవ చేసే క్రమంలో వారి కుటుంబాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలను కాపాడడానికి వారి కుటుంబంను కూడా లెక్కచేయకుండా కృషి చేస్తారని వీరి సేవా అనిర్వచనీయమైనదని విద్యార్థులు చేసిన నృత్య,నాటికలలో కూడా డాక్టరు పాత్రని కనులకి కట్టినట్టుగ ప్రదర్శించారని పేర్కొన్నారు.

## డోజర్ సెక్షన్ ఉద్యోగులను అభినందించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో కృషి చేసిన డోజర్ సెక్షన్ ఉద్యోగులను, అధికారులను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అభినందించారు. 100 శాతం డోజర్లను అందుబాటులో ఉంచి ఓసీపీ-3 ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తి కి ఎలాంటి ఆటంకం లేకుండా చేసిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ సింగరేణి లోనే ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఇదే స్ఫూర్తి ముందు, ముందు కొనసాగించాలని, ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే బొగ్గు ఉత్పత్తి తో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతను పెంచుకుని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు ను అందించాలని వారు అన్నారు. సంస్థకు బొగ్గు ఉత్పత్తే కాకుండా రక్షణ ప్రధానమైనదని, కోట్ల విలువ చేసే యంత్రాలు మీకు అందిస్తున్న వాటిని జాగ్రత్తతో రక్షణ సూత్రాలు పాటిస్తూ వినియోగించుకోవాలని, తద్వారా ఉద్యోగులకు, సంస్థకు నష్టం వాటిల్లకుండా ఉంటుందని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా డోజర్ సెక్షన్ ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు ఇతర అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్) %c% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, సివిల్ డిజిఎం ధనుంజయ, ఐఇడి డిజిఎం మురలీకృష్ణ, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ రాజశేఖర్, డోజర్ సెక్షన్ ఇంజనీర్ శివ కోటయ్య, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఇతర నాయకులు కుమారస్వామి, అక్రమ్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా వెంకటస్వామి..

**సూర్య, మెట్‌పల్లి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా కోటగిరి వెంకటస్వామిని నియమిస్తూ కమిటి చైర్మన్ పొన్నం అశోక్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో టీపీసీసీ లీగల్ సెల్,హ్యూమన్ రైట్స్, సమాచార హక్కు విభాగం జాయింట్ కన్వీనర్ గా నియమించగా ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా ఉత్తర్వులు జారీ చేశారు.